ప్రజాశక్తి

గురువారం 30 మార్చి 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

భూసేకరణలో

పురోగతి లేకపోతే చర్యలు

- 15న అసైన్‌మెంట్ కమిటీ సమావేశం
- రీ సర్వే వేగవంతం చేయాలి
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భూసేకరణ పనులలో స్పష్టమైన పురోగతి లేకపోతే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. సక్రమంగా విధులు నిర్వహించకుండా చేస్తాం.. చూస్తాం.. అంటూ మొక్కుబడి సమాధానాలు చెప్తే కుదరదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే ఉద్యోగంపై ఆశ వదులుకోవాల్సిందేనని హెచ్చరించారు. రెవెన్యూ అంశాలపై బుధవారం ఆయన క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవేకు భూసేకరణ పనులలో పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. సిఎస్ పురం మండలంలో ఈ పనులలో నిర్దిష్ట పురోగతి లేకపోవడంపై ఆయన ఆగ్రహం. వ్యక్తం చేశారు. భూనిర్వాసితుల వివరాలతో కూడిన అవార్డులను ఈ నెలాఖరులోపు ప్రకటించాలని ఆదేశించినా ఎందుకు ఈ దిశగా చర్యలు చేపట్టలేకపోయారని డిప్యూటీ తహశీల్దార్‌ను ప్రశ్నించారు. ఇదే విషయంలో కనిగిరి తహశీల్దార్ పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. భూసేకరణ పనులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం నిర్వహించే వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరై స్వయంగా వివరణ ఇవ్వాలని సిఎస్‌పురం తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, 9 గ్రామాల విఆర్‌ఒలు, కనిగిరి తహశీల్దార్‌లను ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 15వ తేదీన జిల్లా అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అసైన్ మెంట్ ప్రతిపాదనలను 10వ తేదీలోగా కలెక్టరేట్‌కి పంపాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రతిపాదనల పై స్థానిక శాసనసభ్యులకు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో శ్మశానస్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, శ్మశానాలకు అవసరమైన స్థలాలకు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. రీసర్వే కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఈ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని ▶ 2లో



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధేది?

- రూ.101 కోట్లతో 'వెలిగొండ' ఎలా పూర్తవుతుంది.?
- ప్రాజెక్టుకు రాష్ట్రప్రభుత్వం సత్వరమే రూ.2 వేల కోట్లివ్వాలి
- 'నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి-వెలిగొండ ప్రాజెక్టు'పై సదస్సులో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'రాష్ట్ర ప్రభుత్వానికి సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలనే చిత్తశుద్ధి కనిపించటం లేదు.. బడ్జెట్‌లో కేటాయించిన రూ.101 కోట్లతో వెలిగొండ ఎలా పూర్తవుతుంది.. పశ్చిమ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టుకు సత్వరమే రూ.రెండు వేల కోట్ల నిధులు వెచ్చించాలి' అని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి-వెలిగొండ ప్రాజెక్టుపై జరిగిన సదస్సుకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాధాన్యత కలిగిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయింపులు హేతుబద్ధంగా లేవని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో 10 శాతం ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయించలేదని, దీంతో కీలకమైన ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కేటాయింపులు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలనే చిత్తశుద్ధి కనిపించటం లేదని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్ట్‌కి రూ.101 కోట్లు కేటాయించటం ఆందోళన కలిగించే విషయమని తెలియజేశారు. ఈ నిధులతో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కావటం కష్టంగా మారిందన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం కేటాయించి సంపూర్ణంగా వినియోగిస్తే నేటి ప్రభుత్వం ఐదు శాతం లోపే కేటాయిస్తుందని, మూడు శాతం మాత్రమే నిధులు వినియోగిస్తుందన్నారు. నీటి ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు ▶ 2లో

ప్రతి ఐదుగురికీ ఒక టీచర్..

- పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- ఉత్తమ ఫలితాల కోసం టీచర్లే ప్రత్యేకంగా నోట్స్ తయారీ
- కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో మెరుగైన ఫలితాల కోసం కార్యాచరణ



కస్తూరిబాలో విద్యార్థులతో చదివిస్తున్న ఉపాధ్యాయురాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పదోతరగతి విద్యార్థినులు మంచి మార్కులు సాధించాలని ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పదోతరగతి ఫలితాల్లో జిల్లాలో మొదటి వరుసలో ఉండాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు తీవ్ర కృషి చేస్తున్నారు. పదోతరగతిలో 41 మంది విద్యార్థినులు ఉన్న ఈ పాఠశాలలో ప్రతి ఐదుగురినీ ఒక ఉపాధ్యాయురాలు దత్తత తీసుకొని చదివిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో వెనకబడి ఉన్న విద్యార్థులపై మరింత శ్రద్ధ తీసుకొని చదివించే కార్యక్రమాలు చేస్తున్నారు. గణితం, సైన్సు, ఇంగ్లీషుపై ఎక్కువ శ్రద్ధ పెట్టారు. మిగతా సబ్జెక్టులపై కూడా అశ్రద్ధ చేయకుండా చదివిస్తున్నారు. పిల్లల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో రోజూ విద్యార్థినులకు అర్థం అయ్యేలా బోధిస్తున్నారు.

ఈ సారి జరిగే పదో తరగతి పరీక్షలు ఆరు పేపర్లు కావడంతో సమయాభావం ఎదురవుతుందని, దీన్ని ఏ విధంగా ▶ 2లో

గ్రేడ్లుగా విభజించి తర్ఫీదు

వి.సునంద, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు



విద్యార్థినులను ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించాం. సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. రోజుకు ఇద్దరు సబ్జెక్టు టీచర్లతో వెనుకబడ్డ అంశాల్లో తర్ఫీదు ఇచ్చి మెరుగుపర్చాం. ప్రతి సబ్జెక్టులో మంచి మార్కులు సాధించేలా తర్ఫీదు ఇస్తున్నాం.

ప్రత్యేక తరగతులు నిర్వహణ

జి.గంగాభవానిబాయి, ఎన్ఎస్ ఉపాధ్యాయులు



విద్యార్థినులకు పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. 50 రోజుల యాక్షన్ ప్లాన్ ఎంతో మార్గదర్శకంగా ఉంది. ఈ ఏడాది పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధనకు కృషి చేస్తున్నాం.

ప్రత్యేకంగా నోట్స్ తయారీ..

ఎస్.తిరుమలాదేవి, ప్రత్యేకాధికారిణి, కెజిబివి విద్యాలయం



పదోతరగతి విద్యార్థినులకు ప్రభుత్వం స్టడీ మెటీరియల్ పంపిణీ చేయకపోవడంతో మేమే విద్యార్థినులకు ఉపయోగపడేలా ప్రత్యేకంగా నోట్స్ సిద్ధం చేశాం. వెనుకబడ్డ విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మంచి ఫలితాలు వస్తాయి..

ప్రతి ఐదుగురికి ఒక టీచర్..

(మొదటిపేజీ తరువాయి)

అధిగమనించి పరీక్షలు రాయాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా నేర్పుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో నిర్వహించే ప్రత్యేక తరగతుల్లో విద్యార్థినులు ఆకలితో ఉంటారని భావించి ప్రత్యేకంగా స్నాక్స్ అందిస్తున్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తున్నారు. స్టడీ మెటీరియల్ లేకపోవడంతో ఉపాధ్యాయులే విద్యార్థినులకు మరింత ఉపయోగపడేలా ప్రత్యేకంగా నోట్స్ తయారుచేసి అందించారు. మంచి ఫలితాల సాధన కోసం కషి చేస్తున్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ..

వెనుకబడిన విద్యార్థినుల కోసం తరగతులు ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థినులను పరిశీలించడంతో పాటు వారికి అందిస్తున్న బోధనా పద్ధతులను ప్రత్యేకాధికారిణి పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థినుల కోసం ఉపాధ్యాయులు అదనపు సమయం కేటాయించి ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేస్తున్నారు.

స్టడీ అవర్లో సందేహాల నివృత్తి

ఎన్ శ్రీలత, పదోతరగతి విద్యార్థిని



మా సందేహాలను స్టడీ అవర్లో నివత్తి చేస్తున్నారు. ఇప్పటికే తమ పాఠాల రివిజన్ పూర్తయ్యింది. అన్ని సబ్జెక్టుల్లో మంచి పట్టు సాధించాము. ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేసి అందించిన నోట్స్ తమకు ఎంతగానో ఉపయోగప డింది. పదో తరగతిలో మంచి మార్కులు సాధిస్తానన్న నమ్మకం ఉంది.

ప్రణాళిక ప్రకారం చదువుతున్నా..

ఎం.షైలీ, పదోతరగతి విద్యార్థిని



పదో తరగతిలో ఈ సారి రెండు పేపర్లు కలిపి ఒకే రోజు నిర్వహించడం వల్ల సమయాభావం ఎదురవుతోంది. సమయం తక్కువగా ఉంటుంది కాబట్టి దానిని అధిగమిం చేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రిపేర్ అవుతున్నాం. కెజిబివిలో కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించారు. పదో తరగతితో మంచి మార్కులు సాధిస్తా.

పరీక్షలంటే భయం లేకుండా చేశారు..

ఆర్.పావనిబాయి, పదో తరగతి విద్యార్థిని



కెజిబివిలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులపై ప్రత్యేకా ధికారిణి తిరుమలాదేవి శ్రద్ధ మరువలేనిది. తమను సొంత బిడ్డల్లా చూసుకొంటూ సబ్జెక్టు పరంగా ఉన్న ప్రతి సందేహాన్ని నివృత్తి చేస్తున్నారు. పరీక్షలంటే భయం లేకుండా చేశారు.


భూసేకరణలో పురోగతి లేకపోతే చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

తహశీల్దార్లను ఆదేశించారు. రోవర్లను సమర్థంగా వినియోగించుకునేలా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తనకు సమర్పించాలని కలెక్టర్ చెప్పారు. రీసర్వే పనులలో పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, సర్వేయర్ సమన్వయంతో పనిచేయాలని ఆయన పునరుద్ఘాటించారు. గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ – వ్యాలిడేషన్, 13–నోటిఫికేషన్ జారీ ప్రక్రియలో పురోగతిని డివిజన్ అధికారులు ప్రతి వారం సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెసి ఎం.అభిషిక్త్ కిషోర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఒ ఆర్. శ్రీలత, సర్వే శాఖ సహాయ సంచాల కులు గౌస్ బాషా, డిపిఒ జివి నారాయణ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీదేవి, గ్లోరియా, ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- కొమరోలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాతలు

వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు డాక్టర్ పాలగుళ్ల మోహన్‌రెడ్డి నివాసం ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దాత ముత్తుముల మధుసుదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రాన్ని బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా లొక్కు, డాక్టర్ పాలగుళ్ల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొమరోలు మరియు గిద్దలూరు పట్టణంలో వేసవికాలంలో 10 చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతానికి కొమరోలులో తహశీల్దారు, ఎంపిడిఒ, వెలుగు కార్యాలయాలు, చెక్ పోస్ట్, రాజు పాలెం సచివాలయ, కొమరోలు పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో మరిని కొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలుగుళ్ల ఇంద్రసేనా రెడ్డి ,ఆటో కార్మికులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి : బాచిన

ప్రజాశక్తి-సంతమాగులూరు



ఆసరా చెక్కులు అందజేస్తున్న బాచిన కృష్ణ చైతన్య

మహిళల ఆర్థికాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణం వద్ద వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. మొత్తం 1147 పొదుపు సంఘాలకు రూ.1, 136.67 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కష్ణ చైతన్య మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించి స్వయం సమృద్ధి సాధించాలన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎనుబర్ల ఎలమంద, జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపిడిఒ సాంబశివరావు, తహశీల్దారు అశోకవర్ధన్, ఎసి రవికుమార్, ఎపిఎం దుడ్డు మస్తాన్ రావు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఇల్లూరి లక్ష్మీ శేషు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, నాయ కులు ఒరుగంటి కోటిరెడ్డి, ముసలారెడ్డి, నాగబోతు రామాంజనేయులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని

రైల్వే అధికారులకు వినతి

ప్రజాశక్తి- చిన్నగంజాం



రైల్వే అధికారులకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి వాహన చోదకుల ఇక్కట్లను అరికట్టాలని సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రతాప్ కుమార్ రైల్వే అధికారులను కోరారు. రైల్వే సౌత్ సెంట్రల్ అధికారులు చీరాల నుంచి చిన గంజాం వరకూ బుధవారం రైల్వే లైన్‌ను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమైన రైళ్లు చిన్నగంజాం రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైళ్ల రాకపోకల సమయంలో రైల్వే గేటు వద్ద వాహన చోదకులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని తెలిపారు. అండర్ బ్రిడ్జి నిర్మించడం ద్వారా ఈ సమస్యను అధికమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జివి.రాంప్రసాద్ రెడ్డి, ఎస్‌కె.జిలాని, ఎ. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

పారిశుధ్య కార్మికులకు శిక్షణ

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని కె.పల్లెపాలెం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం కార్మికులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముండ్లమూరు మండలం పెదవుల్లగళ్లు, నూజెళ్ల పల్లి, నాగులు ప్పలపాడు మండల పరిధిలోని చేకురపాడు, ఈదుమూడి పంచాయతీలకు 40 మంది సిబ్బందికి జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయడం, వేరు చేసిన తడి, పొడి చెత్త లను ఎస్ డబ్ల్యుపిసి కి తరలించడం, తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా మార్చటం, ప్లాస్టిక్ సామాన్లను ప్రాసెస్ చేయటం, వీధులను పరిశుభ్రంగా ఉంచడం తద్వారా గ్రామపంచాయతీలను చూడ చక్కని గ్రామాలుగా తీర్చి దిద్దటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సుజాత , ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, గ్రామ సర్పంచి ఆనందరావు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, జిల్లా రిసోర్స్ సిబ్బంది చక్రధరరావు, ఖాజావలి, పంచాయతీ కార్యదర్శి శ్యాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధేదీ?

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించలేకపోవడంతో అన్నమయ్య, గుండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టుల మరమ్మతులకు లోన య్యాయన్నారు.
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యన్.తులసీ రెడ్డి మాట్లాడుతూ 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు 15 లక్షల మంది ఫ్లోరైడ్ బాధితులకు తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు నేడు నత్తనడకన పయని స్తోందన్నారు. 2019 నాటికే 90 శాతం వెలిగొండ ప్రాజెక్టు పూర్తయినా గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 900 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం, 2023 –24 రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయిం చడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాలలో సాగునీటి పారుదల ప్రాజెక్టు లపై సదస్సులను నిర్వహించి ప్రజలను జాగతులను చేస్తామన్నారు. గ్రావిటీ ద్వారా నిరందించే పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడంతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా రూపాంతరం చెందుతుందన్నారు.

సదస్సులో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర నాయకులు కేశవరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చాలని డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నేతలు ఈదర హరిబాబు, డిసిసి ఈదా సుధాకర్ రెడ్డి, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు, సుపరి పాలన వేదిక అధ్యక్షులు మాగులూరి నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, లోక్ సత్తా అధ్యక్షులు ఎండి రఫీ అహ్మద్, తెలుగు రైతు నేత కామినేని వాసరావు, ప్రజా సంఘాల నేతలు, మేధావులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - రేపల్లె

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిషత్తు ఉంటుందని, క్షణికమైన అనుభూతుల కోసం మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితమే చీకటి మాయం అవుతుందని పట్టణ సిఐ జయ చంద్ర తెలిపారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టడమే సంకల్పంగా డ్రగ్స్ నిర్మూలన కోసం సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో వేళ్లూనుకుపోతున్న మాదకద్రవ్యాలను అరికట్టదానికి విద్యాసంస్థల యజమానులు డ్రగ్స్ నిర్మూలన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి బాపట్ల జిల్లాను గంజాయి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ

మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చి దిద్దటానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ విని యోగించడం వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు, డ్రగ్స్ తీసుకుంటే చట్టపరమైన చర్యలు,మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి ఎలా బయట పడాలి వంటి అంశాల గురించి విద్యార్థులకు డిజిటల్ బోర్డు ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు కొత్త స్నేహితులను పరిచయం చేసుకోవడానికి, గమ్మత్తును ఆస్వాదించేందుకు మొదలయ్యే మత్తు పదార్థాల వినియోగం తుదకు వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. డ్రగ్స్ వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయువాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఒక్క సారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయట పడడం అంత సులువు కాదన్నారు. ఈ నేపథ్యంలో యువత చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలన్నారు. ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రజాక్, కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కె.నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయ ఆవరణం వద్ద నియోజకవర్గానికి మంజూరైన ఎనిమిది ద్విచక్ర వాహనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు దళారుల బెడద లేకుండా నాణ్యమైన చేపల ఉత్పత్తులను గ్రామాలకు వెళ్లి అమ్ముకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడీతో వాహనాలను అందజేసినట్లు తెలిపారు. వాహనాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 35 వాహనాల మంజూరైనట్లు తెలిపారు. ఈ వాహనాలను సబ్సిడీపై లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నారు బాపన్ రెడ్డి, వేములకోట ఎంపిటిసి వీరయ్య, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసులు, తర్లుపాడు వైసిపి నాయకుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు వాహనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

ప్రజాశక్తి బాపట్ల

పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని డిఎస్‌పి జి. లక్ష్మయ్య తెలిపారు. బాపట్ల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో భావపురి పుస్తక ఉద్యమ సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాల న్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో చదవాలన్నారు. తల్లి దండ్రు లను, గురువులను గౌరవిం చాలన్నారు. అనంతరం పుస్తక పఠనంతో ప్రయోజనాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు వివిధ రకాల పుస్తకాలను బహుమతిగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాల్యాద్రి, గ్రంథాలయ అధికారి శివాజీ గణేషన్ , గ్రంథాలయ అభివద్ధి కమిటీ సభ్యులు పిసి. సాయి బాబు, ప్రముఖ చిత్రకారుడు , బధిరుల ఆశ్రమ పాఠశాల అధ్యాపకుడు జివి. మల్లిక ార్జున, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎస్‌పి లక్ష్మయ్య.

అభివృద్ధికి సహకరించాలి

నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

ప్రజాశక్తి- అద్దంకి

పురపాలక సంఘం అభివద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అద్దంకి నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ తెలిపారు. అద్దంకి నగర పంచాయతీ సాధారణ, ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. సాధారణ సమావేశంలో 40 అంశాలను ప్రతిపాధించగా కౌన్సిలర్లు ఆమోదించారు. అనంతరం పురపాలక సంఘం 2023-24 సంవత్సరానికి అంచనా బడ్జెట్, 2022- 23 సంవత్సరానికి సవరణ బడ్జెట్ ప్రకటించారు. 2023-24 సంవత్సరానికి బడ్జెట్ అంచనా రూ.2,94, 98,816గా రూపొందించారు. అనంతరం ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుడూ టిడిపి కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు ఇంటి అరుగులను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించారు. దీనిపై సమావేశంలో రచ్చ జరిగింది. అద్దంకి పట్టణంలో కమటేశ్వర మాన్యంలో హైకోర్టు ఉత్తర్వులను బేఖాతర్ చేసి గృహాలు ఏర్పాటు చేసుకుంటే అధికారులకు కనిపించ లేదా అని కౌన్సిలర్ రమేష్ ప్రశ్నించారు. టిడిపి కౌన్సిలర్లు వార్డులలో అభివద్ధి పనులు చేపట్టడం లేదని నాల్గవ వార్డు కౌన్సిలర్ తిరుపతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వృద్ధుడికి సర్పంచి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కనిగిరి

మండల పరిధిలోని కొత్త ఏరువారిపల్లి గ్రామానికి చెందిన కేశవరపు రోశయ్య అనే వృద్ధుడు కంటిచూపు సమస్యతో బాధ పడు తున్నాడు. వైద్యులకు చూపించగా ఆపరేషన్ అవసరమని తెలిపారు. ఆపరేషన్ చేయించు కొనేందుకు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతు న్నారు. రోశయ్య విషయం గురించి తెలుసుకున్న గ్రామ సర్పంచి దమ్ము వెంకటయ్య రూ. 2వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం వృద్ధుడిని ఒంగోలు రిమ్స్‌కు తీసుకెళ్లి దగ్గరుండి కంటి ఆపరేషన్ చేయించి తన దాతృతాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచి వెంకటయ్య అభినందనలు తెలిపారు. సర్పంచి దాతృతాన్ని కొనియాడారు.


వృద్ధుడితో సర్పంచి వెంకటయ్య

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజాశక్తి - పంగులూరు.

పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పంగులూరు పంచాయతీలోని ఎస్సీ ,బీసీ ,ముస్లిం కాలనీలో 20 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు పంగులూరు సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ రామారావు తెలిపారు. గ్రామాల్లో బుధవారం స్తంభాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎస్సీ కాలనీలో నాలుగు ,ముస్లిం దర్గా వద్ద మూడు, బీసీ కాలనీలో నాలుగు బజార్లలో 13 స్తంభాలు మొత్తం కలిపి 20 స్తంభాలను ఏర్పాటు చేసిన ఆమె తెలిపారు. జడ్‌పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు సహకారంతో ఎన్నికల హామీని నెరవేర్చినట్లు ఆమె చెప్పారు.


విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న కార్మికులు

'ఆసరా' సభలో ఘర్షణ

ఓ వ్యక్తిపై బ్లేడుతో కానిస్టేబుల్ దాడి

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

ఆసరా చెక్కుల పంపిణీ సందర్భంగా జనసమీకరణ విషయంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. చివరకూ ఓ గ్రూపుకు చెందిన వ్యక్తి చెవును మరో గ్రూపుకు చెందిన బ్లేడులో కోయడం తీవ్ర గాయమైంది. ఈ ఘటన మండల పరిధిలోని సంగుపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఆసరా చెక్కుల పంపిణీలో భాగంగా డ్వాక్రా మహిళలు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చారు. గ్రామ యానిమేటర్‌గా పనిచేస్తున్న కుమారి కూడా కొంతమంది మహిళలను తీసుకొచ్చింది.అయితే తమకు తెలియకుండా మహిళలను ఎందుకు తీసుకొచ్చారని గ్రామ సర్పంచి ఎనికేపల్లి శివకుమారి యానిమేటర్ భర్త సంకూరి శ్రీనివాస్ ప్రశ్నించారు. ఈ విషయమై వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో పొన్నూరు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సర్పంచి కుమారుడు మహేష్ శ్రీనివాసరావుపై బ్లేడుతో దాడి చేశాడు. ఈ దాడిలో శ్రీనివాసరావు చెవుకు తీవ్ర గాయమైంది. బాధితుడికి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


జగనన్న కాలనీ ఇదే..

జగనన్న కాలనీలో వరుస చోరీలు

బాపట్లరూరల్ : బాపట్ల పట్టణంలోని ప్యాడీసన్ పేట జగనన్న కాలనీ లేఅవుట్‌లో మంగళవారం అర్ధరాత్రి దొంగలు వివిధ రకాల వస్తువులను చోరీ చేశారు. ఓ ఇంటిలో తలుపులు పగలగొట్టి 2 మోటర్లు , గోడల కటింగ్ మిషన్‌ను తీసుకెళ్లారు. ఈ మేరకు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జగనన్న కాలనీ లేఅవుట్‌లో ప్రతి రోజూ దొంగతనం జరుగుతూనే ఉంది. సిమెంట్ బస్తాలు, బోరింగ్ పంపులు, మోటార్లను, ఇంటి పని కోసం దాచిపెట్టిన కరెంటు సామగ్రి. పని కోసం అద్దెకు తెచ్చిన సామగ్రి చోరీకి గురవుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చోరీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


సిఎం జగన్‌తో చింతల చెరువు సత్యనారాయణరెగ్డి

సిఎంను కలిసిన చింతలచెరువు

కనిగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజక వర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి సిఎంతో చర్చించారు. కనిగిరి నియోజక వర్గ వైసిపి నాయకుడు రాజాల ఆదిరెడ్డి ఆరోగ్యపరిస్థితి గురించి సిఎం దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన సిఎం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినట్లు సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాఅల్గొన్నారు.

2 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి- మేదరమెట్ల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కోరిశపాడు మండలం సోమవరప్పాడు గ్రామంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చేనెల 2 నుంచి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30,116, ద్వితీయ బహుమతిగా రూ20,116, తృతీయ బహుమతిగా రూ15,116, నాల్గవ బహుమతిగా రూ.10,116 అందజేయనున్నటు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల కింద రూ. 2,116 అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు రూ1,000 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేరును నమోదు చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8106917916, 9182 779423, 7386606659, 7013800684 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

పంటలు పరిశీలన

నగరం : ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వేరుశనగ, మొక్కజొన్న పంటలను బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్ బుధవారం పరిశీలించారు. తొలుత మండల పరిధిలోని ఈదుపల్లి గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. నగరం, ధూళిపూడి, తోటపల్లి, పూడివాడ రెవెన్యూ గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ అధిక వర్షాలకు దెబ్బతిని క్రాప్ నమోదు చేసిన వేరుశనగ, మొక్కజొన్న పంటలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి నష్టం జరిగిన ప్రతి రైతు పేరు నమోదు చేయాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రేపల్లె ఎడిఎ సయ్యద్ అక్తార్ హుస్సేన్ మాట్లాడుతూ నగరం మండలంలో పంట నష్ట పరిహార నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మార్టూరు ఎడిఎ శ్రీనివాసరావు, కర్లపాలెం ఎఒ సుమంత్ కుమార్ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వేమూరు రమేష్ బాబు , ఎఇఒ నాగ శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్మయి, వంశీకష్ణ , గంగాభవాని, కవిత, విఆర్ఒ చిన్నం సుధాకర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పదవ తరగతి విద్యార్థులకు నూతన పరీక్షా విధానంపై ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్,జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల ప్రజ్ఞ వికాసం–2023 అవగాహన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. టిఎం.రావు ఉన్నత పాఠశాల, వివి అండ్ జిఎస్ఎం ,పల్లెకొన, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం,సిద్దార్థ హై స్కూల్ ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్ మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న దష్ట్యా విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

కొల్లూరు మండలం అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997- 98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు. పూర్వ విద్యార్థి బోనిగల సుబ్బారావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, యూనియన్ బ్యాంక్ మేనేజరు నాగ బాజి, రికవరీ అధికారి నవ్య, ఎంపిటిసి నాగళ్ల రాంబాబు, పూర్వ విద్యార్థులు శన్నంశెట్టి శ్రీనివాసరావు, బలిజెపల్లి రవీంద్రబాబు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- పంగులూరు

మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలన్నారు. కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలన్నారు. నిత్యావసర సరుకులు, పేద రైతులకు ఇచ్చే వ్యవసాయ పరికరాలపై జిఎస్టిఇ ఎత్తివేయాలన్నారు. పెట్రోలు, డీజిల్ గ్యాస్‌పై సుంకాలను తగ్గించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఎరువుల సబ్సిడీని పెంచాలన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అన్ని రకాల పంటలకు సమగ్ర భీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారావు ,జాగర్లమూడి బుచ్చయ్య ,జి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరెడ్డి, జంధ్రారాజు పల్లి ఏసేబు, సందిపాగు ఏసేబు, మీరా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. **బల్లికురవ రూరల్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వచ్చేనెల 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు.



పంగులూరులో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బలికురవ ఎస్‌టి కాలనీ వద్ద చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి. వెంకట్రామయ్య, బి.సుబ్బారావు పిలుపునిచ్చారు. కొల్లూరులో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. **టంగుటూరు :** అనేక పోరాటాల ద్వారా దక్కించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకొనేందుకు వచ్చేనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చలో ఢిల్లీలో కూలీందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండల



టంగుటూరులో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

పరిధిలోని మర్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ 2001లో ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో లక్ష కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం రూ. 90వేల కోట్లకు కుదిరించడం దారుణమన్నారు. కార్మికులు అనేక త్యాగాలతో సాధించు^కున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సమిష్టిగా ప్రతిఘటించేందుకు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేశపోగు మోజెస్ తదితరులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మేట్లు గోసా శ్రీదేవి, శేషం నరేష్, దోసపాటి మాధవీలత, భోగాల నరసారెడ్డి, పి.కౌసల్య, డి.సింధు, కంచర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పిసిపల్లిలో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు



భట్టిప్రోలులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న దండమూడి శ్రీకాంత్

ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు

సోనిక్ ఫార్మాసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి- బాపట్ల

ఫార్మా రంగంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉన్నట్లు విశాఖపట్నం సోనిక్ ఫార్మాసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దండమూడి శ్రీకాంత్ తెలిపారు. బాపట్ల ఫార్మసీ కళాశాలలో 27వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కోవిడ్ తర్వాత ప్రపంచం ఫార్మా రంగం వైపు చూస్తుందన్నారు. ఫార్మా రంగలో నైపుణ్యం కల్గిన విద్యార్థులు మెండైన అవకాశాలతో, మంచి స్థాయిలులో స్థిరపడుతున్నారన్నారు. దేశీయంగానే గాక అంతర్జాతీయ, బహుళజాతీయ సంస్థల్లో ఈ రంగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆ అవకాశాలు అంది పుచ్చుకోవాలని కోరారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లా డుతూ బాపట్ల ఫార్మసీ కళాశాల పాతికేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో పలు నూతన ఆవిష్కరణలకు తెరతీస్తూ అనేక మైలు రాళ్ల దాటుకొని విద్యార్థులు లక్ష్యాలను చేరుకునే దిశగా కృషి చేస్తుందన్నారు. అందుకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పూర్తి సహాయ సహకారాలు అంది స్తుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహిం చిన ఆటలు, సాంస్కతిక కార్యక్రమాల్లోని విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ టిఇజి.కె.మూర్తి, సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వర రావు, ఉపాధ్యక్షుడు దొప్పలపూడి రామ మోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ శంకర్ నాయక్

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-వేటపాలెం

ఉపాధి హామీ కూలీలు పనిచేస్తేనే జీతాలు వస్తాయని, ఆవిషయాన్ని గుర్తించి పని చేయాలని డ్వామా పీడీ వై.శంకర్ నాయక్ సిబ్బందిని హెచ్చరించారు. గత ఏడాది కాలంగా మండలలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి కూలీకి ఖచ్చితంగా వంద రోజులు పని కల్పించాలన్నారు.రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి కూలీలకు వేతనం రూ.272కి ప్రభుత్వం పెంచిందన్నారు. రానున్న నాలుగు నెలలు పనులు కీలకంగా ఉంటాయని చెప్పారు. ప్రజలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా స్థానికం పనులు కల్పించాలని ఆయన తెలిపారు. గత ఏడాది కాలంగా మండలంలో మొత్తం రూ.7.76 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. సిబ్బంది వేతనాలకు 3.68 కోట్లు, మెటీరియల్‌కు 4.82 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. అక్కాయపాలెం గ్రామంలో రూ.1,06,55,219, బచ్చుల వారిపాలెంలో రూ.80, 31,126, చల్లారెడ్డి పాలెంలో 1,06, 18,418, దేశాయిపేటలో 1,42,06,391, కొత్తపేటలో రూ. 1,02,16,403, పందిళ్ళ పల్లిలో రూ.57, 64,101, పాపాయిపాలెంలో రూ.1,13,14, 733 రామన్నపేటలో రూ. 24, 53, 810, వేటపాలెంలో రూ.44, 08,797 విలువైన పనులు చేసినట్లు తెలిపారు. ఎన్ఆర్‌జిఎస్ ద్వారా 600 పనులు, పంచాయతీరాజ్‌శాఖ ద్వారా 130, ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా ఒకటి, సోషల్ ఫారెస్ట్ ద్వారా12 పనులు చేపట్టినట్లు పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్,ఎస్ఆర్‌పి ఎపిఎస్ఎస్ ఎఎటి ఆర్‌డి కె.చంద్రమోహన్, ఎంపిడిఒ శర్మ, సర్పంచి కె.రమణ,ఎపిఒ వి.సుధారాణి పాల్గొన్నారు.



చీమకుర్తిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా టిడిపి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, కొల్లూరి శ్రీనివాసరావు, పి.మురళి, బుడే, పి.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉలిచి గ్రామంలో..

ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు.

శింగరాయకొండ: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శింగరాయకొండలోని కందుకూరు రోడ్డు వద్ద టిడిపి జెండాను ఎగురవేసి.. నందమూరి తారకరామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాల వేసి.. నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు, ఎస్.కె. సనావుల్లా, ఇమ్మడిశెట్టి రామారావు, చిగురుపాటి శేషగిరి, కనిగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చీమకుర్తి: స్థానిక టిడిపి కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధరరావు, జి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, సూరంపల్లి హనుమంతరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, చలమయ్య, రాంబాబు, శేషయ్య, పిచ్చి వీరయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న మలినేని పెరుమాళ్లు

బాలికల పాఠశాల విద్యార్థినులకు అండగా ఉంటా..

మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్లు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఎప్పుడూ అండగా ఉంటామని శింగరాయకొండ మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరు మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు అన్నారు. బుధవారం నాడు పదోతరగతి చెందిన 90 మంది విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఉపయోగపడే కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలినేని విద్యాసంస్థల నుంచి బాలికల పాఠశాల విద్యార్థినులకు అండగా ఉంటామని అన్నారు. పదోతరగతిలో ముగ్గురు విద్యార్థినులకు 25 వేల రూపాయలు బహుమతిగా అందజేస్తామని వివరించారు. మలినేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్లు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించి.. పాఠశాలలోని విద్యార్థినుల సమక్షంలో పుట్టినరోజు కేకులు కట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏజికె మూర్తి, రవీంద్ర, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జె మాధవి, టిడిపి నాయకులు షేక్ బచ్చే తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరులకు అండగా మోడీ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అవినీతిపరులకు అండగా నిలుస్తూ వారిని కాపాడటం లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోడీ ప్రతిపక్ష పార్టీలను అవినీతిమయం అంటూ పేర్కొనటం దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 28 మంది దేశంలోని వివిధ బ్యాంకుల నుండి ప్రజాధనాన్ని కొల్లగొట్టుకుని విదేశాలకు పారిపోయారన్నారు. వారిలో ఒక్క విజయ మాల్యా తప్ప మిగిలిన అందరూ గుజరాతీయులే అని తెలిపారు. వీరందరూ ప్రధానికి బాగా తెలిసిన వారే నన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సిబిఐ, ఈడి, కేంద్ర బలగాలు ఏ ఒక్కరిని విదేశాలకు పారిపోకుండా ఆపలేకపోయారో ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ప్రపంచం ఆశ్చర్యపోతున్న కుంభకోణం అదాని కుంభకోణమని, దేశ చరిత్రలోనే ఆదానిది అతి పెద్ద కుంభకోణమన్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నాటి నుండి అతని మోడీతోనే ఉన్నారని, మోడీ ప్రధాని కాకముందు అదానీ దేశమంతా తిరిగి మోడీ కోసం



మాట్లాడుతున్న రామకృష్ణ

డబ్బు విపరీతంగా ఖర్చు చేశారన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత దేశంలోని ప్రజాధనాన్ని అదానికి అప్పగించి ప్రపంచ కుబేరులలో అదానిని రెండవ స్థానంలో నిలిపారన్నారు. హిడెన్ బర్గ్ రిపోర్ట్ తర్వాత అదాని డొల్లకంపెనీల ద్వారా లక్షల కోట్లు ఎలా కొల్లగొట్టారో, ప్రభుత్వ రంగాన్ని ఎలా నిర్వీర్యం చేశారో, ప్రధాని పేరును ఎలా వినియోగించుకొని ప్రజాధనాన్ని లూటీ చేశారో బహిర్గతమైందన్నారు. 2019లో రాహుల్ గాంధీ మీటింగ్ లో మాట్లాడిన దానిపై నేడు శిక్ష వేస్తూ ఎంపీ పదవిని రద్దు చేయటం దుర్మార్గమన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, నేతలు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై జరిగిన కుట్రపై

ఆ మూడు పార్టీలూ స్పందించాలి

- డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ - ఒంగోలులో కాంగ్రెస్ పార్టీ నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాహుల్ గాంధీపై జరిగిన కుట్రపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటం చేయాలని, రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలు స్పందించాలని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఏపిసిసి ఆదేశాల బుధవారం జిల్లా కోర్టు నుంచి గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తులసిరెడ్డి మాట్లాడుతూ బిజెపి చేష్టలతో భారతీలో చీకటి రోజులు కమ్ముకుంటున్నాయని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో యాత్ర విజయవంతమైందన్నారు. అది చూడలేక బిజెపి రాహుల్ గాంధీని భౌతిక దాడులకు, మానసిక క్షోభకు, అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీపై జరిగిన



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

ఘటనపై స్పందించకపోవటం బాధాకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఉద్దండి మల్లికార్జునరావు, శ్రీపతి సతీష్, ఆదినారాయణరెడ్డి, ఎస్.కె.రసూల్, ఉంగరాల శ్రీను, టి.సుబ్బారావు, సుదర్శి రవి, తెలగలపూడి బుజ్జి, సుబ్బారెడ్డి, కష్టయ్య, దాసరి రవి, మస్తాన్, శొంఠి శ్రీనివాసరెడ్డి, ఖాసింవలి, సామ్యూల్, రమణయ్య, శ్రీపతి సతీష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒంగోలు పోలీసులు సేవా దృక్పథంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, పోలీస్ శాఖ ప్రజా సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని ఎస్పి మల్లికగర్గ్ తెలిపారు. పట్టణ వాసులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో ఒంగోలు పోలీస్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం గేట్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ఎస్పీ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎస్బి డీఎస్పీ బి. మరియదాసు, ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాసరావు మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అస్లాంకు మంచినీళ్లు ఇస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

'దళిత సర్పంచ్ జోలికొస్తే సహించం..'

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ దళిత సర్పంచ్ అయిన తాటిపర్తి వనజ జోలికొస్తే సహించేది లేదని దళిత సంఘం నాయకులు అన్నారు. బుధవారం రాత్రి శింగరాయకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. జనసేన నాయకులు దళిత సర్పంచ్‌ని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, అలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. పంచాయతీలో జరిగిన అక్రమాలపై అధికారులు విచారించి ముగ్గురిపై చర్యలు తీసుకున్నప్పటికీ జనసేన నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైన పద్ధతి



మాట్లాడుతున్న దళిత నాయకులు

కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో దాసరి శివాజీ, చొప్పర వెంకన్న, అంబటి కొండలరావు, రాపూరి ప్రభావతి, చుక్కా కిరణ్ కుమార్, పులగుర కష్టయ్య, పెరికే సునీల్, బల్లికూర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతలపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి -శింగరాయకొండ



ఫిర్యాదు చేస్తున్న నేతలు

శింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఐయి నాబత్తిన రాజేష్‌పై వైసిపి నాయకులు గౌస్, నౌషాద్ దౌర్జన్యం చేశారని, చంపుతామని బెదిరించారని జనసేన నాయకులు బుధవారం నాడు సింగరాయకొండ ఎస్సై ఫిరోజా ఫాతిమాకు ఫిర్యాదు చేశారు. ముందుగా జనసేన నాయకులు కందుకూర్ రోడ్డు నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ శింగరాయకొండ గ్రామపంచాయతీ 14వ సంవత్సరం, 15వ సంవత్సర పంచాయతీ నిధులను సర్పంచ్ తాటిపర్తి వనజ సొంత అకౌంట్‌కు బదిలీ చేసుకుందన్నారు. సుమారు 35 లక్షలు అవినీతికి పాల్పడినటువంటి సర్పంచ్ వనజని విచారించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చామన్నారు. దీంతో గత రెండు రోజుల నుండి సింగరాయకొండ మండలం వైసిపి నాయకులు జనసేన నేత రాజేష్‌పై తీవ్ర స్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దీనిపై బుధవారం సింగరాయకొండ ఎస్సైకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషన్, పొన్నలూరు మండలం అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్, టంగుటూరు మండలం అధ్యక్షులు కందుకూరి రాంబాబు, కొండేపి మండలం అధ్యక్షులు విశ్వం, మద్దిపూడి మండలం అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చీమకుర్తి



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

స్థానిక రామనగర్ కోదండరామస్వామి దేవస్థానం అభివృద్ధికి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ భీమన రమేష్ రూ.10,110 ఆర్థిక సాయం అందజేశారు. గురువారం దేవాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీరామనవమి పురస్కరించుకొని బియ్యం, బెల్లం, ఇతర సామాగ్రి అందజేశారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎండియు ఆపరేటర్లు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-తర్లుపాడు

తమ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ వరకుమార్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండియు ఆపరేటర్స్ (రేషన్ పంపిణీ వాహనదారులు) బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండియు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పినప్పటికీ బ్యాంక్ ఆఫ్ బరోడా వారు తమ ఇష్టానుసారంగా ప్రతి ఒక్క ఎండియు ఆపరేటర్‌కు సుమారు రూ.18 వేల నుండి రూ.23వేల వరకు మైనస్లో పెట్టి జీతం పడకుండా వెంటనే అమౌంట్‌ను కట్ చేస్తున్నారన్నారు. తక్షణమే తమ అమౌంట్ తమకు ఇప్పించాలని కోరారు.

మంత్రి సురేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రజలకు, యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలు కలెక్టరేట్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

త్యాగధనుల ఆశయాలను వమ్ము చేస్తున్నారు..

ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పీవీ శేషయ్య


మాట్లాడుతున్న పీవీ శేషయ్య

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

నాటి త్యాగధనుల ఆశయాలను నేటి పాలకులు వమ్ము చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పీవీ శేషయ్య అన్నారు. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా హనుమంతునిపాడు మహమదాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ ప్రజల స్వాతంత్రం కోసం నాటి త్యాగధనులు ప్రాణాలర్పిస్తే, నేటి పాలకులు సమస్యల పరిష్కారం కోరిన ప్రజలపై క్రూర నిర్బంధానికి పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ క్వాంటిటీ తగ్గకుండా చూసుకోవాలి

తహశీల్దార్ సింగారావు

ప్రజాశక్తి-కొండపి

పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే కస్టమర్లకు క్వాంటిటిలో ఎటువంటి తేడాలేకుండా జాగ్రత్తగా ఉండాలని తహశీల్దారు పి.సింగారావు పెట్లూరు బంక్ యజమానులకు తెలియచేశారు. బుదవారం నాడు పొదిలి రోడ్డులో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు, టంగుటూరు రోడ్డులో ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంకులను తహశీల్దారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో విఆర్‌వో శ్రీనివాసరావు, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

68 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక కొండపి రోడ్డులోని టంగుటూరు -1 పొగాకు బోర్డులో బుధవారం 940 బేళ్ళను వ్యాపారులు కొనుగోలు చేసినట్లు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. బోర్డు పరిధిలోని ఉప్పలపాడు గ్రామ పొగాకు రైతులు బుధవారం 1008 బేళ్లను బోర్డుకి తీసుకొచ్చారు. వ్యాపారులు వివిధ కారణాలతో 68 బేళ్లను తిరస్కరించారు. ప్రముఖ పొగాకు సంస్థ ఐటీసీ 532 బేళ్లు, జిపిఐ కంపెనీ 92, అలయన్స్ ఇండస్ట్రీస్ 82, పిటిపి 74 బేళ్లను కొనుగోలు చేయగా ఇంకా పలు కంపెనీలు వేలంలో పాల్గొని పొగాకును కొనుగోలు చేశారు, ఈ వేలంలో పొగాకు కిలో అత్యధిక ధర రూ.200లు పలకగా అత్యల్ప ధర రూ.160గా నమోదయింది.

కొండపి: కొండపి వేలం కేంద్రంలో బుధవారం నాడు సరాసరి ధర కిలో రూ.198.21 పలికిందని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 984 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 868 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 116 బేళ్లు వివిద కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.184, సరాసరి ధర రూ.198.21 పలికిందన్నారు.

పదోతరగతి విద్యార్థినులకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కెజిబివి విద్యాలయంలో బుధవారం పదో తరగతి విద్యార్థినులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, ఎంఈఓ పి ఆంజనేయులు, సర్పంచ్ రామావత్ అరుణాబాయి. ఐటిడిఏ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.పది వేలు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని సచివాలయం 3 పరిధిలో గల షేక్ ఇస్మాయిల్ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మతి చెందాడు. అతనికి వైఎస్ఆర్ బీమా వర్తించడంతో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబీర్ బాష, మండల సచివాలయాల కన్వీనర్ సయ్యద్ జబివుల్లా, సచివాలయం 3 కన్వీనర్ సయ్యద్ ఉస్మాన్ బాషా పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయటమే ధ్యేయం

ఎమ్మెల్యే వేణుగోపాల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేణుగోపాల్

ప్రజాశక్తి-దొనకొండ

మహిళలను ఉన్నత స్థానంలో నిలబెట్టాలనేదే ముఖ్యమంత్రి ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం వద్ద బుధవారం ఉదయం దొనకొండ, కురిచేడు మండలాలకు చెందిన మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి.బాబురావు మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను డ్వాక్రా గ్రూపు సభ్యులు పూలమాలలతో స్వాగతం పలికారు. మహిళలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి.. భారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో దొనకొండ, కురిచేడు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, బెల్లం కోటేశ్వరమ్మ, జడ్‌పీటీసీ మురికిపూడి సుధాకర్, మాజీ జడ్‌పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, వైఎస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, స్టేట్ గ్రీన్ అండ్ బ్యూటిషియన్ అంజిరెడ్డి, కురిచేడు మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు షేక్.సైదా పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి: సిఐటియు


మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి ఉద్యోగ, కార్మిక వర్గానికి బుధవారం పిలుపునిచ్చారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో సిఐటియు కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు కోటికల తిరుపతిరావు, శ్రీనివాసరాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గూడూరి చిన్నయ్య, దంతెల ప్రేమ్‌కుమార్, రజిని, లక్ష్మీదేవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలినేనికి 'శ్రీకృష్ణదేవరాయ' సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శ్రీశోభకృత్ నామ ఉగాది, శ్రీరామనవమి పండుగలను పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి కార్యవర్గం కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారాన్ని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, గౌరవా ధ్యక్షులు జి ఓబుల్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు పి. గోవర్ధన్ రెడ్డి, నల్లపాటి వీరాంజనేయులు, శ్రీప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, వైసిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గోలి తిరుపతిరావు సూపర్‌బజార్ డైరెక్టర్ మురళి పాల్గొన్నారు.


పాదయాత్రలో చేస్తున్న కందుల నారాయణరెడ్డి

రాష్ట్రంలో మాఫియా దందా

మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాష్ట్రంలోని ఇసుక, మైనింగ్, లిక్కర్ మాఫియా దందా సాగుతోందని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బుధవారం విమర్శించారు. మండలంలో 4వ రోజు బుధవారం చేపట్టిన ప్రజాచైతన్యయాత్ర సందర్భంగామూగచింతల, చేరెడ్డివారిపల్లి, చినారికట్ల, పెదారికట్ల, ఇరసలగుండం గ్రామాల్లో పాదయాత్ర సాగింది. తొలుత టిడిపి 41వ వార్షికోత్సవము సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, పొదిలి మాజీ ఎఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, వెలుగొండ ఆలయ మాజీ ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, మండల టిడిపి మాజీ కన్వీనర్లు కనకం నరసింహ్మారావు, వరికూటి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి: కందుల నారాయణరెడ్డి పాదయాత్ర బుధవారం ఉదయం మండలంలోని మూగచింతల గ్రామం చేరుకుంది. ఈ సందర్భంగా పొదిలి మండల టిడిపి నాయకులు కందులకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యం

ఎంపిపి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో ఏర్పాటుచేసిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్‌పి.బాలయ్య, ఎంపిడిఓ రావూరి జనార్ధన్, సర్పంచులు శిగినం లక్ష్మీతిరుపతమ్మ, చెరుకూరి శిలువకుమారి, వైద్యాధికారులు కె.సురేఖ, ప్రద్యుమ్నకుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


మార్కాపురంలో టిడిపి సీనియర్లను సత్కరించిన దృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని టిడిపి నాయకుల కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మార్కాపురం పట్టణంలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించారు. టిడిపిలో సీనియర్లుగా కొనసాగుతున్న గురవయ్య, ఇవిఎల్, గులాబ్‌ఖాన్, తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, నాయకులు మాలపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: వెలిగండ్లలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల బస్టాండ్‌లో జెండా ఆవిష్కరించి.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో పార్టీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. పార్టీ కోసం కష్టి చేసిన టిడిపి సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య పాల్గొన్నారు.

కొండపి: రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టే అని ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.రామయ్యచౌదరి అన్నారు. బుదవారం నాడు తెలుగుదేశం పార్టీ ఇప్పటికి స్థాపించి 41 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కొండపిలోని ఆర్టీసి బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. సీనియర్ నాయకులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ రావిపాటి సీతమ్మ, మండల తేదేపా పార్టీ అద్యక్షులు బి.యలమందనాయుడు, ఆర్.మదుసూదనరావు, మండల యూత్ అద్యక్షులు షేక్ ఖాలేషా, బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య పాల్గొన్నారు.

పొన్నలూరు: రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, రామరాజ్య స్థాపన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు అన్నారు. మండల కేంద్రమైన పొన్నలూరులోని ఎన్టీఆర్ కూడలి వద్ద జరిగిన 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మండల నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, రాపూరు కోటేశ్వరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మోరుబోయిన మాల్యాద్రి, నాయకులు పిల్లి వెంకటనారాయణరెడ్డి, ఘట్టమనేని సుబ్బారావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు కుంకు సురేష్, యువత అధ్యక్షులు బోయపాటి రమణారెడ్డి పాల్గొన్నారు.


పామూరులో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలో బుధవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సెంటర్‌లో టిడిపి నాయకులు ,కార్యకర్తలతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు జెండా ఎగుర వేశారు. టిడిపి కార్యాలయంలో సీనియర్ కార్యకర్తలను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, కాశికుంట సర్పంచ్ మంత్రునాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మెడబలిమి అచ్యుతరావు పాల్గొన్నారు.

పామూరు: టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి కార్యాలయంలో పార్టీ జెండాను పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. అనంతరం మాజీ జడ్పిటిసి బిఎంసి జ్ఞాపకార్థంతో మజ్జిగ సెంటర్ ఏర్పాటు చేసి.. మజ్జిగ పంపిణీ చేశారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- అద్దంకి

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాకాని పాలెం మండపం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. తొలుత మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మోతుకూరు సుభాష్ బాబు, టిడిపి బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, బాపట్ల జిల్లా బీసీ సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బచ్చల వాసు పాల్గొన్నారు. అదేవిధంగా పోతురాజు గండి వద్ద టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, డాక్టర్ చదలవాడ పణీంద్ర బాబు జన్మదిన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ మున్సిపల్ కౌన్సిలర్స్ మాగులూరి తిరుపతమ్మ, పద్మావతి, అంకం తేజస్విని, కంప రజని, అత్తులూరి రమేష్ బాబు, కూరపాటి వంశీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, గోవాడ శ్రీకాంత్, రావులపల్లి వెంకటరావు, కాకాని శ్రీనివాసరావు, యర్రాకుల రామాంజనేయులు , ఎన్నారై టిడిపి బెల్జియం ప్రెసిడెంట్ అలవలపాటి శివకృష్ణ, గట్టుపల్లి రామారావు, కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ, షేక్ మౌలాలి, సురేష్, గోరంట్ల పేరయ్య, కరిముల్లా, షేక్ మహబూబ్ మోహిద్దీన్, మదీనా కాసిం, హరిబాబు, కగరాజం పాల్గొన్నారు. **మేదరమెట్ల :** మండల పరిధిలోని పమిడిపాడు, పి.గుడిపాడు, బొడ్డువానిపాలెం, తిమ్మన పాలెం, రావినూతల గ్రామాలలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, కట్టి రవీంద్ర, మంద నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, అన్నంగి దేవ సహాయం పాల్గొన్నారు. **పంగులూరు :** టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జెండాల ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు. మండల పరిధిలోని రేణింగవరం, జాగర్లమూడి వారి పాలెం, ముప్పవరం, జనకవరం, చందలూరు, చిన్నమల్లవరం, నాజిల్లపల్లి, ఆరికట్ల వారి పాలెం గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు. **పిట్లలవాని పాలెం :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జండా ఆవిష్కరించారు. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి, బాపట్ల పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం, మండల అధ్యక్షుడు అఫ్జల్, డేవిడ్, రమేష్, టిడిపి గ్రామ అధ్యక్షుడు శ్రీసురాజు, సూర్యనారాయణ రాజు, రజాక్ బర్మా పీటర్ పాల్ పాల్గొన్నారు. **పర్చూరు :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కృష్ణ, మహిళా నాయకురాలు దాసరి ఉషారాణి, కారుమంచి కృష్ణ, మానం హరిబాబు, మక్కెన శేఖర్‌బాబు, బి.సి కార్యదర్శి కోడూరి శేషబ్రహ్మాచారి, కొరిటాల సురేష్, శివ పాల్గొన్నారు. **టంగుటూరు :** టిడిపి 41వ ఆవిర్భావ



కనిగిరిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, రాచపూడి మస్తానయ్య, తూర్పునాయుడు పాలెం, సూరారెడ్డిపాలెం సర్పంచులు తల్లపనేని రవికుమార్, నర్రా శైలుషా, ఉపసర్పంచులు మొలకలపల్లి కోటేశ్వరరావు, డాలు వెంకట్రావు పాల్గొన్నారు **మద్దిపాడు :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ



హనుమంతునిపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు

కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు ఆడకా సాములు, టిడిపి పార్లమెంట్ సభ్యులు మండవ గోపి చంద్, ఎస్‌సిసెల్ నాయకుడు ఆర్. ప్రభాకరరావు, బిసి సెల్ నాయకులు అనిల్ కుమార్, జోషఫ్, డేవిడ్, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి పి. అజయ్ కుమార్, మురళి దాసరి రమేష్, రావి ఉమామహేశ్వరరావు, కాకర్ల విజయ్, టిడిపి గ్రామ అధ్యక్షుడు కడియాల రఘుబాబు, చింతల శ్రీను, ఆర్‌వి. ప్రసాద్, నరసింహారావు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్, డాక్టర్ మన్నం సింగయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వివరం గోవిందయ్య , టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్‌సిసెల్ కార్యదర్శి రంప తోటి అంకారావు , బాపట్ల పార్లమెంటు కార్యనిర్వ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు , పావులూరి నారాయణస్వామి చౌదరి, టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, నాయకులు ఆళ్ళ ఆంజనేయులు, అబ్బూరి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ మండల కార్యదర్శి కంకణాల గోపి పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఉప్పుగుండూరు అమ్మనబ్రోలు,మద్దిరాలపాడు తదితర గ్రామాల్లో టిడిపి



అద్దంకిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, అల్పాహారం పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు ఈదర కష్టారావు, వలేటి పాండురంగారావు, ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ బాబు, సెల్వం, పెనుబోతు సునీల్, బాలకోటి పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, రెడ్డం తిరుపతిరెడ్డి, ఎర్రయ్య, లలిత వెంకటేశ్వర్లు, చీకటి వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. **కనిగిరి :** ఎన్‌టిఆర్ ఆశయసాధనకు ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచమళ్ల శ్రీనివాసరెడ్డి,షేక్ ఫిరోజ్, ముచ్చుమారి చెంచిరెడ్డి, చింతలపూడి తిరుపాలు పాల్గొన్నారు.**బాపట్ల:** టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాపట్ల పాత బస్ స్టాండ్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా మండల పరిధిలోని భర్తిపూడి, అప్పి కట్ల, కర్లపాలెం ,పిట్లల వానిపాలెం మండలాల పరిధిలోని గ్రామాల్లోనూ ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మానం విజేత, తాత జయప్రకాష్ నారాయణ,గొలపల శ్రీనివాసరావు, తోట నారాయణ, పల్లం సరోజినీ, జిట్ట ప్రమీలరాణి, దయా బాబు, మోదుగుల శంకర్ రెడ్డి, రామ సుబ్బారావు, ఫరీద్ మస్తాన్ , కాలింత దిలీప్‌పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నుంచి మార్కెట్ యార్డ్ వద్ద నున్న ఎన్‌టిఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలవరం గ్రామంలో మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెల్లటూరు, పల్లెకోన, పెదపులివర్రు గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తునుగుంట్ల సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు, దీపాల శివప్రసాద్, అనగాని ఏడుకొండలు, డోలా శివ కుమార్, జొన్నాదుల రెడ్డియ్య, వెంకటేశ్వర్లు, వమనపల్లి కోటేశ్వరరావు, పి.గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



మేదరమెట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

పావులూరులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్



రామాంజమ్మ(ఫైల్)

మండల పరిధిలోని పావులూరులో 493వ నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన పులఖండం రామాంజమ్మ (80) బుధవారం మృతి చెందారు. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్‌రావు గుంటూరు శంకర కంటి వైద్యులకు సమాచారం అందించారు. శంకరకంటి వైద్యురాలు డాక్టర్ రిమ రామాంజమ్మ కార్నియాలు సేకరించారు. నేత్రదానానికి సహకరించిన పావులూరు సొసైటీ అధ్యక్షుడు పి.రామకృష్ణారెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, ఈశ్వరమ్మ, మాధవి, మాజీ సర్పంచి పి.బ్రహ్మారెడ్డికి క్లబ్ అధ్యక్షులు బి.అంజిరెడ్డి, కార్యదర్శి కరి కమలేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

5న పోలురాధా పోటీలు


ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని ఉప్పుటూరులో వేంచేసియున్న వెంకటేశ్వర, చెన్నకేశవస్వామి వార్ల తిరునాళ్ల సందర్భంగా వచ్చేనెల 5న పోలురాధ బండ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నల్లగొర్ల శ్రీను, కొమ్మనబోయిన వెంకయ్య, మువ్వా అంజయ్య తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 25 వేల నగదును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేల నగదును దేవరపల్లి ఎంపిటిసి కె.రవిచంద్ర, తృతీయ బహుమతిగా రూ.15 వేల నగదును విశ్వకర్మ రాష్ట్ర నాయకులు కోడూరి సుబ్రహ్మణ్యాచారి అందజేస్తున్నట్లు వారు తెలిపారు. పూర్తి వివరాలకు 9912156327,9866694894 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి

ప్రజాశక్తి -బాపట్ల

జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, ఫిజియోథెరపీ, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లైసెన్సులను ఈనెల 31 లోపు రెన్యువల్ చేయించు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసే ఆసుపత్రులు, క్లినిక్ వారు ఈనెల 31 లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తగు రుసుము చెల్లించి , రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం పొందాలన్నారు. రెన్యువల్ చేయించుకోని హాస్పిటల్స్, క్లినిక్ సెంటర్లపై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.



వాటర్ కూలర్‌ను బహూకరిస్తున్న దాత

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-కనిగిరి

మండల పరిధిలోని పాతపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం గురువాజిపేటకు చెందిన పారిశ్రామికవేత్త నాదెళ్ల తిరుపతిరావు వాటర్ కూలర్‌ను బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులకు నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ కూలర్‌ను అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు కె. ఓబుల్‌చందు, పవన్‌కుమార్‌కు ఒక్కొక్కరికి రూ 5వేల వంతున ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసాచారి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

జగన్ ఆదేశిస్తే..

పోటీ నుంచి తప్పుకుంటా..

- సింఎం మా ఇంటికి రావడం దళితులకు దక్కిన గౌరవం
- మా అమ్మ చావును కూడా రాజకీయం చేసి మాట్లాడటం దుర్మార్గం
- వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అశోక్ బాబు వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తన తల్లి చనిపోతే, ఎంతో బాధలో ఉన్న తమను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రావడం దళితులకు దక్కిన గౌరవంగా తాము భావిస్తామని, దాన్ని కూడా కొంతమంది, కొన్ని పత్రికలు (ప్రజాశక్తి కాదు) రాద్ధాంతం చేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నాయని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. తన వల్ల నియోజకవర్గంలో పార్టీకి నష్టం జరుగుతోందని పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి భావించి తనను పోటీ నుంచి తప్పుకోమంటే తప్పుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక కుటుంబ సభ్యుడు బాధల్లో ఉన్నాడని తెలిసి జగన్ తన ఇంటికి రావడం జరిగిందన్నారు. తమ అమ్మచావును తామేదో అర్భాటం చేశామని కొంతమంది బురజదల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో గ్రూపులు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారని, ఎక్కడైనా అన్నదమ్ముల మధ్య మనస్పర్థలు సహజమేనని, దళితుల నియోజకవర్గంలో దాన్ని బూతద్ధంలో చూడటం భావ్యం కాదని హితవు పలికారు. తనను పక్కన పెట్టాలని జగన్ తలస్తే ఆ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని, ఆయన ఎవరి పేరు సూచిస్తే వారి గెలుపుకు కొండపి నియోజకవర్గంలో పనిచేస్తానని వివరించారు. కొండపి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, టిడిపి నేత దామచర్ల సత్య మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారని, ఆధారాలతో సహ తాను బయటపడితే పట్టించుకున్నవారు లేరని వివరించారు. తెలుగుదేశం నాయకులు తమపై అసత్యఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వైసిపి రాష్ట్ర నాయకులు వరికూటి అమృతపాణి మాట్లాడుతూ దళితులే టార్గెట్‌గా విషప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. విలేకర్ల సమావేశంలో కొండపి నియోజకవర్గానికి చెందిన పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

జిల్లెళ్లమూడి అమ్మ శత జయంతి ఉత్సవాలు

హాజరైన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లెళ్ళమూడి అమ్మవారి ఆశయాలను కొనసాగించాలని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లెళ్ళమూడి అమ్మ శత జయంతి ఉత్సవాల కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ జిల్లెళ్ళమూడి అమ్మవారు లక్షలాది మంది ప్రజలకు అన్నంపెట్టి అన్నపూర్ణగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా 'అమ్మ అనుభవాలు' అనే పుస్తకాన్ని హర్యానా గవర్నర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారతీయజనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి పాల్గొన్నారు.

హై మాక్స్ లైటు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక 31వ డివిజన్ కృష్ణుడి గుడి వద్ద నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.2లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాక్స్ లైట్‌ను స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, వైసిపి నేత నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి విభాగాన్నీ

మరింత బలోపేతం చేసేందుకు కృషి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ శాఖలోని ప్రతి విభాగాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ కార్యాలయం విజయవాడ నుంచి బాపట్ల జిల్లాకు పంపిన బాంబులు నిర్వీర్యం చేసే టీమ్‌కి సంబంధించిన అత్యాధునిక పరికరాలను బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏ.ఆర్ డి.ఎస్.పి ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్. మన్మథరావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ వకుల్‌జిందాల్



నాగపావనికి చెక్కు అందజేస్తున్న ఎస్పి

అండగా ఉంటాం: ఎస్పి

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ డి.అనిల్‌కుమార్‌కు సంబంధించిన రూ.లక్ష అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కును అనిల్ సతీమణి నాగపావనికి బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. మరణించిన కానిస్టేబుల్ అనిల్ కుమార్ కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసు శాఖ అన్ని విధాలగా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి అందవలసిన ఇతర అన్ని బెనిఫిట్స్‌లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరింటెండెంట్ కే.రాధిక పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోస్టుల భర్తీకి

పారదర్శకంగా ఇంటర్వ్యూలు: జేసీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీపోస్టుల భర్తీ కోసం పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో నడిచే ఐసిడిఎస్ ప్రాజెక్టులోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులకు బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జెసి ఛాంబర్‌లో ఇంటర్వ్యూలు జరిగాయి. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి కమిటీలోని అధికారులు పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. నవ సమాజ నిర్మాణం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. 10 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లలో 13 అంగనవాడి కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉండగా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులలో 34 మంది హాజరయ్యారు. అలాగే అంగన్‌వాడి ఆయాల పోస్టులు 86 ఖాళీగా ఉండగా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులలో 126 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ పీడీ కె. ఉమా, ఆర్డీవో పార్థసారథి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి - వార్షిక బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో అభివవృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు అందరం కలసికట్టుగా కృషి చేద్దామని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.33,91,78,190ల మిగులు బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బుధవారం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన మున్సిపల్ బబడ్జెట్ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షత వహించారు. ప్రారంభనిల్వ రూ.22,42,14,296లుగా చూపారు. వార్షిక ఆదాయాన్ని రూ.72,50,50,820లుగా అంచాన వేశారు. మొత్తం కలిపి రూ.94,92,65,116లుగా అంచనాలు తయారు చేశారు. ఇందులో ఖర్చు రూ.61,00,86,926లుగా ఉంటుందని అంచనా వేశారు. మొత్తంగా రూ. 33,91,78,190ల మిగులు బడ్జెట్ ఉంటుందని అంచనాలు రూపొందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. మున్సిపాలిటీలో కుక్కలు, ఆవులు, పందుల బెడద తీవ్రంగా ఉందని 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ వీడియోలతో కౌన్సిల్ ముందుంచారు. దీనిపై సత్వర చర్యలు తీసుకోకపోతే చిన్నారులు తీవ్రంగా ఇబ్బందులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

పడతారన్నారు. దీనిపై ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి స్పందించారు. కుక్కల నియంత్రణకు బ్లూ క్రాస్ వారినీ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి ఆహ్వానిద్దామన్నారు. కుక్కల బెడద ఎలా చేయాలో చర్చిద్దామన్నారు. ఏప్రిల్ నుంచి కొండేపల్లి రోడ్డులో 1.70 ఎకరాల స్థలంలో గోశాల ఏర్పడబోతోందన్నారు. కొందరు సొసైటీగా ఏర్పడ్డారన్నారు. పట్టణంలో సంచరించే గోవులన్నింటినీ అక్కడకు తరలిస్తారని తెలిపారు.

24వ వార్డు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు గుడ్‌విల్ యాక్షన్ క్రింద నిర్మించే షాపింగ్ కాంప్లెక్‌లో గదుల సైజు పెంచుకోవాలన్నారు. రూ. 10లక్షలు గుడ్‌విల్ క్రింద వసూలు చేయాలనడం సరికాదన్నారు. దీనికి వడ్డీ రూపంలో రూ. 15వేలు వస్తుందన్నారు. అద్దెతో కలిపి రూ. 18వేలు అవుతుందన్నారు. 35వ వార్డు కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డిలు 35వ వార్డులో సిమెంటు రహదారి, మురుగు కాలువలు, సప్తగిరి లాడ్జి సమీపంలోని శ్మశాన వాటిక ప్రహారీగోడ నిర్మాణం కోసం పది నెలలుగా కోరుతున్నా... నిధులు మంజూరు చేశారని చెబుతున్నారని, పనులు జరిగిన దాఖలా లేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో వీధిలైట్ల కొరత ఏర్పడిందన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీలో చెత్తను 15 రోజులకు ఒకసారి తరలిస్తున్నారని ఆరోపించారు. 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలోని పంచాయతీరాజ్ కార్యాలయం వెనుక వైపున గల మురుగు కాలువపై బండ పరుపు వేయాలని గడప గడపలో ప్రజలు కోరారన్నారు. జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల రహదారిలో పెద్ద లైట్లు వెలిగించాలని కోరారు. 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగలక్ష్మి మాట్లాడుతూ తమ వార్డులో పెద్దలైట్లు అవసరమన్నారు. తాగునీటి పైప్‌లైన్ కూడా కొత్తగా నిర్మించాలన్నారు. 5వ వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీనివాసులు తమ వార్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సరి లేక విద్యుత్ హెచ్చు తగ్గులతో సరఫరా అవుతున్నందున వీధిలైట్లు కాలిపోతున్నాయన్నారు. తాగునీటి కుళాయిలు నాసి రకంగా ఉన్నాయని, త్రెడ్స్ కూడా నిలబడటం లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ 2వ వైస్ చైర్మన్ సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కమిషనర్ బిఎస్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, మేనేజర్ శ్రీనివాసన్, ఆర్‌ఓ బి.రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, ఏఇ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు 3వ డివిజన్ కు చెందిన టిడిపి మహిళా నాయకులు షేక్ ఆరిఫా నివాసంలో పేద మహిళలకు రంజాన్ తోఫాను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సతీమణి దామచర్ల నాగ సత్యలత పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ముస్లిం సమాజంపై వివక్ష చూపుతోందని, పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు ఇచ్చే రంజాన్ తోఫా ను రద్దు చేశారన్నారు. నాడు ముస్లిం ల పక్షపాతినని చెప్పి గద్దెనెక్కిన సిఎం జగన్మోహన్ రెడ్డి నేడు అదే ముస్లిం సమాజన్ని విస్మరిస్తున్నారన్నారు. ముస్లిం సమాజ అభివద్ధి కోసం, వారిని



రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న నాగసత్యలత

చైతన్యపరచడానికి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం నిరంతరం కషి చేయాలని మహిళలకు నాగ సత్యలత సూచించారు. కార్యక్రమం లో షేక్ ఆరిఫా, రావుల పద్మజ, నిడమానూరి పావని, పసుపులేటి సునీత, ఆళ్ళ వెంకట రత్నం, కె.కుసుమ కుమారి, పెద్దిశెట్టి వరలక్ష్మి, సాక్షి వెంకట సుజాత, గంగవరపు పద్మ, కొక్కిలిగడ్డ లక్ష్మి పాల్గొన్నారు.

పన్నుల వసూలు కోసం పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మార్చి మాసం మరో రెండు రోజుల్లో ముగియనుండటంతో ఆస్థిపన్ను బకాయిల వసూళ్ల కోసం నగరపాలక సంస్థ అధికారులు విస్తృత పర్యటనలు చేస్తున్నారు. పెద్దమొత్తంలో కార్పొరేషన్‌కు పన్నులు చెల్లించాల్సిన వారిని నేరుగా వెళ్లి కలుస్తున్నారు. ప్రభుత్వం నెలాఖరులోపు ఏకమొత్తంలో పన్నులు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ఇవ్వడంతో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు బుధవారం నగరంలోని జ్యోతిప్లాజా, ఇంకా పలు వాణిజ్య కట్టడాల యజమానులను కలిసి పన్ను బకాయిలు చెల్లించాలని కోరారు. స్పందించిన వారు వెంటనే పన్నులు కట్టారు. కమిషనర్ వెంట రెవిన్యూ ఆఫీసర్ బాస్కర్, ఇన్స్‌పెక్టర్లు మిరియల శ్రీను, అమ్మిరెడ్డి, సుజాత, రాధ, సుస్మిత, తదితరులు ఉన్నారు.